విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

కాచిగూడ, ఫిబ్రవరి 3: విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ డైరెక్టర్' ప్రొఫెసర్ టీఎల్ఎన్ స్వామి అన్నారు. అవంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ జహంగీర్, అవంతి విద్యా సంస్థల జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ప్రియాంక, డైరెక్టర్(హెచ్ఆర్) డాక్టర్ వై.జయప్రద, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు, డాక్టర్ రేణుక, నవీన్ చంద్ర, సాయిరాం, మోహన్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కవాడిగూడ, ఫిబ్రవరి 3: ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని భారతీయ దళిత పరిశ్రమల సమాఖ్య జాతీయ కౌన్సిల్ చైర్మన్ ఎర్రతోట రాజశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం దోమలగూడలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర చాప్టర్ అధ్యక్షుడు నిరుడు రాజు, తెలంగాణ చీఫ్ మెంటర్ అద్దుల లక్ష్మణ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌కు కట్టుబడి ఎంఎస్ఎంఈడీ 2006 యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం అమలు చేయాలని ఆయన సూచించారు.

డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ ..

- బస్తీలు, కాలనీల్లో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

బర్కత్‌పురలో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్

కాచిగూడ, ఫిబ్రవరి 3: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, ప్రజల సౌకర్యార్థం కోసం డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్‌లోని బర్కత్‌పురలోని గణేశ్‌టెంపుల్ సమీపంలోరూ.16 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ పనులను శనివారం కార్పొరేటర్ ఉమతో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లోని పలు బస్తీల్లో ఎమ్మెల్యే పర్యటించి స్థానిక ప్రజల నుంచి పలు సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో 4000 డబుల్ బెడ్రూమ్‌లు కేటాయించామని, పలు ప్రాంతాల్లో నీటి కాలుష్య సమస్య శాశ్వత పరిష్కారంతో పాటు బస్తీలు, కాలనీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్ యాదవ్, అధ్యక్షుడు ఎర్ర బిష్మాదేవ్, సునీల్ బిడ్లాన్, జలమండలి డీజీఎం సన్యాసిరావు, ఏఈ భావన, ఏటిఓ వెంకటేశ్‌యాదవ్, ఓం ప్రకాశ్‌యాదవ్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బి.కృష్ణాగౌడ్, జీహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రపార్కు పనులు పరిశీలన

అంబర్‌పేట, ఫిబ్రవరి 3: నల్లకుంట డివిజన్‌లోని నరేంద్రపార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. పనుల పురోగతిపై అధికారులతో చర్చించి కొన్ని సూచనలు చేశారు. పార్కు పనులు 60 శాతం పూర్తయ్యాయని అధికారులు తెలుపగా, నాణ్యతా లోపాలు లేకుండా గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, ఏఈ దివ్య, యూబీడీ ఏఈ భాస్కర్, మాజీ కార్పొరేటర్ వనం రమేశ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించాలి

సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడానికి అధికారులు కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని 130 మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ జ్యోతితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 3

ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీకి సన్మానం

రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీస్ ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహమ్మద్ షబ్బీర్ అలీని శనివారం రాష్ట్ర డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నిజాముద్దీన్, ఉస్మాన్ అలీ ఉస్మానీ, మహమ్మద్ జమాల్, రామకృష్ణారెడ్డి, రోహిత్ , తదితరులు పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 3

పథకాలను వినియోగించుకోవాలి

కాచిగూడ,ఫిబ్రవరి 3: ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్‌కు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం కాచిగూడ కార్పొరేటర్, తహసీల్దార్ సంధ్యరాణితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పోరుగు రాష్ట్రాల కంటే మాజీ సీఎం కేసీఆర్ కృషితో తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రఘు విష్ణు, కన్నె రమేశ్‌యాదవ్, బి.కృష్ణాగౌడ్, సుభాశ్ పటేల్, భీంరాజ్, సంతోశ్, రవియాదవ్, పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత.. ఉద్రిక్తత

ముషీరాబాద్, ఫిబ్రవరి 3: అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్‌లో చేపడుతున్న ఓ అక్రమ నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ సర్కిల్-15 టౌన్‌ప్లానింగ్ అధికారులు శనివారం కూల్చివేశారు. కోర్టు ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేశారు. రాంనగర్ రిథమ్‌బార్ వీధిలో (ఇంటి నెంబర్ 1-9-19/148)లో ఓ నిర్మాణదారులు రెండు అంతస్తుల మేర అనుమతి తీసుకొని అదనంగా మరో రెండు అంతస్తుల మేర నిర్మాణం చేపడుతున్నారు. ఇదే విషయమై స్థానికులు కోర్టులో ఫిర్యాదు చేయడంతో అధికారులు కోర్టు ఆదేశాల మేరకు కూల్చివేశారు. ఈ సందర్భంగా నిర్మాణదారులకు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, పోలీసులకు మధ్య వాగ్వాదం స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. తమకు నోటీలు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని నిర్మాణదారులు అధికారులతో వాగ్వాదానికి దిగగా, కోర్టు ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపట్టినట్లు ఏసీపీ రమేశ్ తెలిపారు. డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య కూల్చివేతలను పరిశీలించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. శనివారం కార్వాన్, జియాగూడకు చెందిన 40 మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ జ్యోతితో కలిసి ఎమ్మెల్యే అందచేశారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 3

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

రవీంద్రభారతి, ఫిబ్రవరి 3: విద్యార్థులు చదువుతోపాటు పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి సూచించారు. 'తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ మేనేజ్‌మెంట్' స్నాతకోత్సవం రవీంద్రభారతిలోని ఘనంగా నిర్వహించారు. పట్టభద్రులైన 500 మంది విద్యార్థులకు లింబాద్రి పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి రాములు, తప స్యకళాశాలల చైర్మన్, సెంట్రల్ కౌన్సిల్ చార్టర్ అకౌంట్స్ మెంబర్ సీఏ శ్రీధర్ ముప్పాల పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వం బీసీల వ్యతిరేకి

రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

కాచిగూడ, ఫిబ్రవరి 3: కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రూ.47 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు కేవలం 2,150 వేల కోట్లు కేటాయించి, దేశంలోని 75 కోట్ల మంది బీసీల మనోభావాలను ప్రధాని మోదీ కించపరిచారని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృ ష్ణయ్య అన్నారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం కాచిగూడలో బీసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం బీసీల వ్యతిరేకని ఈ బడ్జెట్‌లో తేటతెల్లమైందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల సత్తాఎంటో మోదీ ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. జాతీయ ఉపాధ్యక్షుడు సత్యం, భరత్, కోట్ల శ్రీనివాస్, వెంకటేశ్, నందగోపాల్, రామకృష్ణ, ఉదయ్, కృష్ణమూర్తి, వీరప్ప, అరవింద్, జయంతి,భాగ్యలక్ష్మి, జ్యోతి, రాకేశ్,రాంచందర్ పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, తదితరులు

'అమృతోదయం' పుస్తకావిష్కరణ

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 3: రసమయి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో శనివారం ప్రొఫెసర్ ముది గొండ శివప్రసాద్ ప్రాచీన ముసునూరి చక్రవర్తులపై రచించిన ప్రథమ చారిత్రక నవల 'అమృతోదయం' ఆవిష్కరణ సభ జరిగింది. డాక్టర్ మేడసాని మోహన్ అధ్యక్ష తన జరిగిన ఈ సభలో తమిళనాడు పూర్వ గవర్నర్ పి.ఎస్ రామమోహనరావు ముఖ్య అతిథిగా హాజరై నవలను ఆవిష్కరించారు. సాహితీవేత్తలు ఎం.నరసింహప్ప, డాక్టర్ శివనాగిరెడ్డి, డాక్టర్ రవిశంకర్, రసమయి అధ్యక్షుడు డాక్టర్ ఎం.కె రాము, తదితరులు పాల్గొన్నారు.

న్యాయంకోసం నిరసన దీక్ష..

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3: అధికారులు ప్రత్నామ్నాయం చూపకుండనే తమ ఇండ్లు కూల్చివేసి రోడ్డు పాలు చేసిందని, ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానందనగర్ బస్తీవాసులు శనివారం నిరసిన దీక్ష చేపట్టారు. ఈ మేరకు బస్తీవాసులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి పలువురు నాయకులు, దళిత సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. స్థానిక కార్పొరేటర్ పావని, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బీజేపీ నాయకుడు పూస రాజు, ఎ.వినయ్‌కుమార్, రత్నసాయిచంద్ తదితరులు నిరసన కార్యక్రమాలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. బస్తీవాసులు కృష్ణ, జాన్, నరేశ్, జ్ఞానేశ్, ఆనంద్, పూజ, కన్యకుమారి, భారతి, సువర్ణ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహం పై పోలీసుల దాడి

కార్వాన్, ఫిబ్రవరి3: గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని గుడిమల్కాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ బైరి రాజు కథనం ప్రకారం... కరోల్‌బాగ్‌లోని లక్కీ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో ముస్తఫా అనే వ్యక్తి అద్దెకు ఉంటూ పలువురు యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌లో దాడులు చేయగా.. చాంద్రాయణగుట్టకు చెందిన ముగ్గురు యువతులతో పాటు ఓ విటుడు, నిర్వాహకుడైన ముస్తఫాను, అతడి స్నేహితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.క

సిందుకళాశాల వార్షికోత్సవం

మెహిదీపట్నం, ఫిబ్రవరి 3: మెహిదీపట్నం రేతిబౌలిలోని 'సిందు మహిళా కళాశాల' ఆధ్వర్యంలో శనివారం క్షితిజ్ పేరుతో నిర్వహించిన వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం.రాములు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థినిలకు డిగ్రీ పట్టాలను అందజేశారు.

ట్రాఫిక్‌పై అవగాహన

కాచిగూడ, ఫిబ్రవరి 3: ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు దరిచేరవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి భద్రతలో భాగంగా ఎస్పీ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు శనివారం ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బాలిక ఆత్మహత్య

ముషీరాబాద్, ఫిబ్రవరి 3: ప్రేమ విఫలమై బాలిక ఆత్మహత్య చేసుకున్న ఘటన ముషీరాబాద్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వచ్చి రాంనగర్‌లో నివాసముంటున్నాడు. కాగా అతడి కూతురు(14) ఓ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతుంది. గత ఏడాదిగా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ యువకుడు, మైనరు బాలిక మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తుండగా పెళ్లికి యువకుడి కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. దీంతో మనస్తాపం చెందిన బాలిక శనివారం సూసైడ్ నోట్ రాసి ఇంట్లో ప్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సిటీ కాలేజీ విద్యార్థిగానే సంతోషం

త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

చార్మినార్, ఫిబ్రవరి 3: తాను ఎక్కడికెళ్లినా సిటీ కాలేజీ విద్యార్థిగానే అనుభూతి చెందుతానని సిటీ కాలేజీ పూర్వ విద్యార్థి, త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం సిటీ కాలేజీ 'పూర్వ విద్యార్థుల సమ్మేళన' నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. సిటీ కాలేజీని మరింతగా విస్తరించడానికి పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. స్థానిక విద్యార్థిగా సిటీ కాలేజీ ఉన్నతికి పాటుపడతానని చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ తెలిపారు. కాలేజీ ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నట్లు పూర్వ విద్యార్థి, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ తెలిపారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

అనంతరం సిటీ కాలేజీ పూర్వ విద్యార్థులు, రాజకీయ నేతలను సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్‌తోపాటు అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఐజాజ్ సుల్తానా, విప్లవ్‌దత్ శుక్ల, యాదయ్య, పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు విద్యాధర్ భట్, సమన్వయ కర్త, పావని, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అద్వానీకి భారతరత్న హర్షణీయం

కార్వాన్, ఫిబ్రవరి3: భారతీయ జనతా పార్టీ కురువృద్ధుడు, భారత మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వానీకి కేంద్రం ప్రభుత్వం భారతరత్నతో గౌరవించడం హర్షణీయమని శనివారం బీజేపీ సీనియర్ నాయకుడు బోడి అశోక్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో దేశ ఉప ప్రధానిగా, హోం మంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు.

గోవును జాతీయ గోమాతగా ప్రకటించాలి

అబిడ్స్, ఫిబ్రవరి 3 : గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ 'తెలంగాణ భజరంగ్ సేనా' అధ్యక్షుడు ఎన్.లక్ష్మణ్ రావు అధ్వర్యంలో శనివారం కోఠిలోని ఆంధ్రాబ్యాంక్ చౌరస్తాలో ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. సంతకాల సేకరణ జాబితాను ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డిలకు పంపుతామన్నారు.

లోఫ్రెజర్‌ను పరిష్కరించాలి

అంబర్‌పేట, జనవరి 3: నల్లకుంట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి లోఫ్రెజర్ సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ అమృత అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ శనివారం ఆ ప్రాంతంలో పర్యటించి నీటి సరఫరాను పరిశీలించి, అధికారులకు సమస్యను వివరించి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. నాయకులు సురేశ్‌యాదవ్, తిరుపతి, లక్ష్మీ, అనిత, కళమ్మ, రత్న, నాగేందర్, వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా సాధన చేస్తే లక్ష్యం సులభం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 : విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ప్రణాళికబద్ధంగా సాధన చేస్తే లక్ష్యం సాధించడం సులభతరం అవుతుందని అంబేద్కర్ కళాశాల డైరెక్టర్ రిషీకాంత్ సూచించారు. బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పీజీ విద్యార్థులు శుక్రవారం 'ప్రైషర్స్ డే' నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ ముదిగొండ భవానీ, పీజీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ ఎన్.వెంకటేశ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

అంబర్‌పేట, ఫిబ్రవరి 3 : నల్లకుంటలోని ఫీవర్ దవాఖానలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో డాక్టర్లు సీఎస్ ఆర్ఎంఓ జయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శైలజ, డా.హరిత, డా.సౌజన్య, డీసీహెచ్ ఆర్ఎంఓ డా.చంద్రశేఖర్‌రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లావణ్య, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సీపీ, టీఎస్‌పీ చట్టాలు తెవాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3: కేంద్ర బడ్జెట్ సామాజిక న్యాయానికి చెంప దెబ్బ అని పలువురు వక్తలు అన్నారు. దళిత బహుజన శ్రామిక యూనియన్ (డీబీఎస్‌యూ) ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బడ్జెట్‌పై సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా డీబీఎస్‌యూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ఆనంద్, జి.నర్సింహలు మాట్లాడుతూ.. బడ్జెట్‌ను పరిశీలిస్తే సమాన త్వం సాధనకు, పేదరిక నిర్మూలనకు ప్రత్యేకమైన నిర్దిష్ట చర్యలు ఏం తీసుకోలేదని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఎస్‌సీపీ, టీఎస్‌పీ చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీబీఎఫ్ జాతీయ నాయకుడు శంకర్, శివలింగం, దాసరి శ్రీనివాస్, రమేశ్, సాయిలు, చింతయ్య పాల్గొన్నారు.

బస్తీదవాఖానల ఆకస్మిక తనిఖీ

చార్మినార్ జోన్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పంజేషా-1, తీగల్ కుంట, జలాల్ కూచ, మోచికాలనీ బస్తీ దవాఖానలను చార్మినార్ జోన్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజశ్రీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సయ్యద్ రఫీక్ ఉన్నారు.

– నిటిబ్యూరో, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ)

అవసరమైతే నిరవధిక బంద్

కవాడిగూడ, ఫిబ్రవరి 3: తెలంగాణ ఆర్టీసీ పీసీసీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని 'తెలంగాణ ఆర్టీసీ ఏజెంట్స్ యూనియన్' అధ్యక్షుడు కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేయడంతో పాటు అవసరమైతే నిరవధిక బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ మేరకు శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో యూనియన్ నాయకులు నిరసన చేపట్టారు. ప్రధాన కార్యదర్శి పరందసాయి, ఆర్గనైజేషన్ సభ్యులు ఉప్పలయ్య, నాగేశ్, శ్రీధర్, సాబేర్, సునిల్, యూనియన్ నాయకులు రాధాకృష్ణ, కృష్ణ, ప్రదీప్, మధన్ మోహన రావు, రఘు వీర్, సూరిబాబు, రాజు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

అబిడ్స్, ఫిబ్రవరి3: ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. శనివారం మెహిదీపట్నం పద్మనాభనగర్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించగా, స్థానికులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన

అబిడ్స్, ఫిబ్రవరి 3: పదిహేను రోజుల పాటు పాఠశాలలు, కళాశాలల్లో, మురికివాడల్లో కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పిస్తామని వైద్యాధికారులు తెలిపారు. ఈ మేరకు ఇందిరానగర్‌లో కుష్ఠువ్యాధిపై శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ నిర్మలా ప్రభావతి, డీపీఎంఓ శాంతి రాజ్, ఆశా, రీటా, స్వాతి, పింకి, మనోహర్ గైక్వాడ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులపై చర్యలు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 3: ప్రజలు పుట్‌పాత్‌లపై నడవడానికి వీలుగా వారికి అవగాహన కల్పించడానికి టోలిచౌకి ట్రాఫిక్ పోలీసులు శనివారం చర్యలను చేపట్టారు. టోలిచౌకి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చందా సుధాకర్ రావు లంగర్‌హౌస్‌లో పుట్‌పాత్‌ల వద్ద భద్రతా వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సమీ ఉజ్జమా, ప్రేమ్‌రాజ్ పాల్గొన్నారు.

కులగణనతోనే బీసీలకు రాజ్యాధికారం

- జస్టిస్ ఈశ్వరయ్యగౌడ్

రవీంద్రభారతి, ఫిబ్రవరి3: కులగణనతోనే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని, ఇందుకోసం యావత్ బీసీ సమాజంలో మేధావులు, కవులు చైతన్యం తీసుకురావాలని ఎన్‌సీబీసీ మాజీ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్యగౌడ్ అన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన బీసీ కులగణనపై ప్రజాతెలంగాణ ఆధ్వర్యంలో 'మేథోమథన' సదస్సును నిర్వహించారు. సభకు దేవల్ల సమ్మయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జస్టిస్ వి.ఈశ్వరయ్యగౌడ్, ప్రొఫెసర్ మురళీమనోహర్, రిటైర్డ్ ఐఏఎస్ అకునూరి మురళీ, ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ సుదర్శన్, కాల్వ మల్లయ్య, అడ్వకేట్ సంతోష్‌కుమార్‌గౌడ్ తదితరులు విచ్చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో తక్షణమే తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టం తీసుకురావాలని జస్టిస్ వి.ఈశ్వరయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

8, 9 తేదీల్లో ఢిల్లీలో బీసీల సమరభేరి

రవీంద్రభారతి, ఫిబ్రవరి3: కేంద్ర ప్రభుత్వం పదోసారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు మళ్ళీ అన్యాయమే జరిగిందని, కేవలం రెండు వేల కోట్లు కేటాయించి బీసీలకు ఎంగిలి మెతుకుల వలె వదిలారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. శనివారం రవీంద్రభారతిలో బీ